# నినాదం

నిఖార్సైన జర్నలిజం

బుధవారం 21 ఆగస్టు 2024 **తెలంగాణ ప్రాంతీయం**




## ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల శాతం పెంచాలి

**విద్యార్థుల తల్లిదండ్రులకు ఉపాధ్యాయులు అవగాహన కల్పించాలి : డీఈవో**

**పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా విద్యాశాఖ అధికారి**

**కారేపల్లి, ఆగస్టు 20 (నినాదం న్యూస్):**
ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల శాతం పెంచాలని డిఇఒ అన్నారు. సింగరేణి మండలంలో పలు పాఠశాలలను మంగళవారం జిల్లా విద్యాశాఖ అధికారి ఆకస్మికంగా తనిఖీ చేశారు. మండల పరిధిలోని పిఎస్ బొక్కల తండా, జడ్పీహెచ్ఎస్ గేటు కారేపల్లి, పిఎస్ కారేపల్లి, పిఎస్ సింగరేణి పాఠశాలను జిల్లా విద్యాశాఖ అధికారి సందర్శించారు. అనంతరం జడ్పీహెచ్ఎస్ కారేపల్లి పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా డిఇఓ మాట్లాడుతూ.. యాభై శాతం కంటే తక్కువ హాజరు ఉన్న పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాఠశాలలకు రాని తల్లిదండ్రుల ఇంటికి వెళ్లి వంద శాతం హాజరు నమోదు అయ్యేవిధంగా చూడాలని సూచించారు. అదేవిధంగా హైస్కూల్లో రేపటినుండి ప్రత్యేక తరగతులు నిర్వహించాలని, పాఠశాలలో కిచెన్ గార్డెన్ ఏర్పాటు చేసి మడులను క్లాసులవారిగా ఒక్కొక్క తరగతి ఒక్కొక్క మడి బాధ్యత విద్యార్థులకు అప్పజెప్పాలి అన్నారు. సాయంత్రం సమయంలో డ్రిల్లింగ్ పిరియడ్ ను నిర్వహించాలని, ఈ డ్రిల్లింగ్ లో పది నిమిషాలు ఎక్కాలు, పది నిమిషాలు ఇంగ్లీష్ పదాలు, పది నిమిషాలు పద్యాలు బహిరంగంగా పెద్దగా డ్రిల్లింగ్ చేయించాలని తెలియజేశారు. పైన తెలిపినటువంటి సూచనలు ప్రధానోపాధ్యాయులకు తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ జయరాజు, వివిధ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఎంఈఓ కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.







## మంత్రి పొన్నం సుడిగాలి పర్యటన

**ఉన్నత పాఠశాలలకు సైన్స్ , రోబోటెక్ కంప్యూటర్ ల్యాబ్..**

**మినీ స్టేడియంలో స్విమ్మింగ్ పూల్ నిర్మాణానికి కార్యాచరణ**

**హుస్నాబాద్ రాష్ట్రంలోనే అగ్రగామిగా నిలిపేల ప్రణాళిక..**

**పెండింగ్ లో ఉన్న పనులు పూర్తి చేయాలనీ అధికారులకు ఆదేశాలు**

**హుస్నాబాద్/భీమదేవరపల్లి ఆగస్టు 20 (నినాదం న్యూస్)**
హుస్నాబాద్ నియోజకవర్గ కేంద్రమైన హుస్నాబాద్ మున్సిపాలిటీ పరిధిలో సిద్దిపేట కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి తో కలిసి మంత్రి పొన్నం ప్రభాకర్ సుడిగాలి పర్యటన చేశారు. హుస్నాబాద్ లో ఇప్పటికే నిర్మాణంలో పలు కార్యాలయాలు వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. హుస్నాబాద్ పట్టణంలో ఉన్న ప్రభుత్వ బాలుర ,బాలికల పాఠశాల ను సందర్శించారు. ఆ పాఠశాల లో కలెక్టర్ మను చౌదరి ప్రోద్బలంతో ఇన్ఫినిటీ విద్యా ఫౌండేషన్, నిర్మన్.ఓఆర్జి సంస్థలు సైన్స్ , రోబోటిక్ కంప్యూటర్ ల్యాబ్ లు ఒక్కో ల్యాబ్ 50 లక్షల రూపాయలతో ఏర్పాటు చేయనున్నాయి. అక్కడ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రస్తుతం ఉన్న సైన్స్ ,కంప్యూటర్ ల్యాబ్ లను పరిశీలించారు. అధునాతన ల్యాబ్ లో వల్ల విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇటీవలే ఈ పాఠశాల వజ్రోత్సవాలు పూర్తి చేసుకున్న సందర్భంగా పాఠశాలకు ప్రత్యేక నిధులు మరింత అభివృద్ధి చేయాలని మంత్రి భావిస్తున్నారు. అక్కడే ఉన్న

## రాజీవ్ గాంధీ సేవలు చిరస్మరణీయం

**- ఎమ్మెల్యే కాలే యాదయ్య**

**చేవెళ్ల ఆగస్టు 20(నినాదం న్యూస్ ):-**
దేశానికి రాజీవ్ గాంధీ చేసిన సేవలు చిరస్మరణీయమని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. మంగళవారం భారత మాజీ ప్రధాని భారతరత్న అవార్డు గ్రహీత రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా చేవెళ్ల పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో ఆయన చిత్రపటానికి ఎమ్మెల్యే పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశానికి ఆయన చేసిన సేవలు మరువలేనివి అన్నారు. అతి చిన్న వయసులో ప్రధానమంత్రిగా ఎంపికై దేశ సేవలో తనదైన ముద్ర వేసిన గొప్ప నాయకుడు రాజీవ్ గాంధీ అని అన్నారు. నేడు భారతదేశ శాస్త్ర సాంకేతిక రంగాల్లో ఈ స్థాయిలో పురోగమిస్తుంది అంటే దానికి రాజీవ్ గాంధీ సేవలే నిదర్శనం అని అన్నారు. యువత ఆయన ఆశయ సాధన కోసం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రచార కమిటీ జాయింట్ కన్వీనర్ సున్నపు వసంతం, డిసిసి ఉపాధ్యక్షుడు ఆగిరెడ్డి, మండల అధ్యక్షుడు వీరేందర్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి గుండాల రాములు, డిసిసి ఉపాధ్యక్షుడు పడాల రాములు, ఓబిసి మండల అధ్యక్షుడు సూర్యాపేట శ్రీనివాస్ గౌడ్, పెంటయ్య గౌడ్, మాజీ సర్పంచులు శంకర్, జనార్ధన్, సోషల్ మీడియా అసెంబ్లీ కో కన్వీనర్ మాణిక్యం, మైనార్టీ నాయకులు అనీఫ్ బాయ్, చాన్ బాషా, లియాకత్ , బషీర్, జనార్ధన్, మాణిక్యం, నరేందర్, తదితరులు పాల్గొన్నారు.



## భారీ వర్షానికి రోడ్లు జలమయం

**అల్వాల్, ఆగస్టు 20 (నినాదం న్యూస్)**
అల్వాల్ సర్కిల్ పరిధిలో సోమవారం కురిసిన భారీ వర్షానికి పలుకాలనీలు రోడ్లుజలమయమ య్యాయి. కార్పొరేటర్ శాంతి శ్రీనివాసరెడ్డి అధికారులతో కలిసి పలు కాలనీలలో సందర్శించారు. నాగిరెడ్డి కాలనీ, అయ్యర్ బస్తి, ఓల్డ్ ఆల్వాల్, పెంటా రెడ్డి కాలనీ, రెడ్డి ఇన్క్లేవ్ తదితర కాలనీలను సందర్శించిన కార్పొరేటర్ వెంటనే రోడ్లపై నీళ్లు నిలవకుండా తక్కువ చర్యలు తీసుకోవాలని అధికారుల ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వర్క్ ఇన్స్పెక్టర్ రామారావు, టిఆర్ఎస్ నాయకులు మల్లేష్ గౌడ్, ప్రేమ్, అరుణ్, దోమల నివారణ అధికారులు, ఎమర్జెన్సీ టీం. నాయకులు అధికారులు పాల్గొన్నారు.



## ఘనంగా దశరథ్ నాయక్ జన్మదిన వేడుకలు



**మహేశ్వరం, ఆగస్టు 20 (నినాదం న్యూస్)**
మాజీ జెడ్పిటిసి దశరథ్ నాయక్ పుట్టిన రోజు సందర్భంగా వారి నివాసం దగ్గర ఏర్పా టుచేసిన కార్యక్రమంలో పండుగ వాతావరణం తలపించేలా పెద్ద ఎత్తున నాయకులు కార్యకర్తలు పాల్గొని కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకోవడం జరిగింది అదేవిధంగా రాధాకృష్ణ ట్రస్ట్ ద్వారా వారు పేదవారికి ఎన్నో సేవలు చేస్తున్నారని కొనియాడారు. అనంతరం జేడిఎన్ యువసేన ఆధ్వర్యంలో స్థానిక ఆసుపత్రులలో పేషెంట్స్‌కు యువజన నాయకులు పండ్లు అందజేశారు. బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు కంబాల పరమేష్ మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్ మాజీ సర్పంచ్ లక్ష్మీనరసింహారెడ్డి, మాజీ ఎంపిటిసి లచ్చి రామ్ నాయక్, బొప్పిడి గోపాల్ ప్రియా రమేష్, ఉపసర్పంచ్లు రమణ శారద పాండు నాయక్, నాయకులు మంగళపల్లి నరసిం హ, మండల నాయకులు బాలకృష్ణ కోట్యా నాయక్, భీమన్ చందు, చంద్రయ్య, వెంకట య్య, శ్రీను నేనావత్, నరసింహ, వినోద్, రాజు వెంకటేష్, ఇర్షాద్, కొప్పు కృష్ణ, సిహెచ్ మహేష్, కంబాల రమేష్, కంబాల పల్లి అంజి, హెచ్ఆర్ మహేష్, పాండు, సిద్దిగారి సురేష్, అంజి నాయక్, కాలే శ్రీను, కంబాలపల్లి శ్రీకాంత్, రాజశేఖర్ జైపాల్, సుభాష్, తుప్పరి శ్రీశైలం, ఒగ్గు రమేష్, సాయి, రాములు, రాజు మణికంత, అంజి ప్రశాంత్ ,రాజేష్ ,మురళి, శివ పార్టీ కార్యకర్తలు, మహిళలు యువకులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పాటతో ప్రజలను కదిలిస్తున్న సాధారణ రైతు



**గుండెమోని నోట-టింగురు టింగురు పాట**
**- అభివృద్ధికి పేదల భూములు ఇవ్వమంటున్న రాములు**
**- మార్పు వస్తదని గెలిపిస్తే-తమ భూములు తీసుకునే మార్పు తెచ్చివంటూ పాటతో ఎద్దేవా**
**- బలినోళ్ళ భూములు తీసుకోవడం చేతగాక-పేదల భూములు తీసుకుంటావా అంటూ వ్యంగాస్త్రాలు**


**కొడంగల్ ఆగస్టు 20 నినాదం న్యూస్**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సొంత నియోజకవర్గం కొడంగల్ ప్రాంత అభివృద్ధికి నడుం బిగించి, కంపెనీలు,పరిశ్రమలు, ఫార్మా కంపనీ, కాలేజీ ల నిర్మాణానికి పునాదులు వేస్తున్న సర్కార్, పేదల భూమిపై కన్నేసింది. కొన్ని అభివృద్ధి పనులు కొనసాగుతుండగా అసలైన పనులు ప్రారంభించాల్సి ఉంది. ఇప్పటికే అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేసుకుని పనులు ప్రారంభించడమే ఆలస్యంగా ఉంది. ఇలా ప్రభుత్వం తనపని తాను చేసుకుంటూ పోతుండగా భూమిని నమ్ముకుని జీవనం కొనసాగిస్తున్న అన్నధాతలు,అభివృద్ధి తాము అడ్డుకాదనీ, అభివృద్ధి లో భాగస్వాములవుతాం కానీ అభివృద్ధి కి పేదల భూములు ఇవ్వము వేల ఎకరాల సీలింగ్ భూములు ఉన్నాయి వాటిని వాడుకోకుండా కేవలం పేదల భూముల పై కన్నేసిన ప్రభుత్వానికి వ్యతిరేకంగా పలుమార్లు అధికారులకు వినతి పత్రాలు సమర్పించారు. పలుమార్లు రాస్తారోకోలు, ధర్నాలు కొనసాగించారు. కానీ ఇవేవీ పట్టించుకోకుండా ఎలాగోలా ప్రభుత్వం మాత్రం తనపని తాను చేసుకుంటూ పోతూ కొడంగల్ పట్టణ సమీపంలోని అప్పాయిపల్లి గ్రామంలో మెడికల్ కళాశాల నిర్మాణానికి రైతులను మాత్రం ఎంతోకొంత నష్టపరిహారం తోపాటు మరికొన్ని సదుపాయాలు కల్పిస్తామనే భరోసాతో ఒప్పించారు.ఇక్కడ నెగ్గిన ప్రభుత్వం కొస్గి-కొడంగల్ మధ్యలో గల హకీంపేట్, పోలేపల్లి, లగచర్ల వాయిలకుంట తాండ లలోని భూములు సేకరించి, అక్కడ భారీఎత్తున ఫార్మా కంపనీలు నెలకొల్పితే ఇక్కడి నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు దక్కుతాయనీ ఆలోచించి దానికి సంబంధించిన సర్వే తదితర పనులు కొనసాగుతున్నాయి.ఈవిషయంలో ఈ ఐదు గ్రామాల రైతులు గతవారం రోజుల క్రింద పెద్ద ఎత్తున హకీంపేట్ గ్రామంలో ధర్నా నిర్వహించారు.వారికి మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి సైతం అండగా నిలిచారు. ఫార్మా కంపనీ ఏర్పడితే ఉద్యోగ ఉపాధి అవకాశాలు దక్కడం దేవుడెరుగు కానీ, సస్యశ్యామలంగా ఉన్న గ్రామాల్లో కలుషిత వాతావరణం ఏర్పడుతుందనీ,పరిశ్రమల నుంచి బయటకు వెళ్ళే వ్యర్థాలు భూమిలో ఇంకిపోయి, భూగర్భజలాలు సైతం కలుషితమవుతాయని, అనేక రకాల అనారోగ్య సమస్యలు తలెత్తుతాయనీ, రాబోయే తరాలకు ముప్పు వాటిల్లుతుందని, ఫార్మా కెమికల్స్ ప్రభావం పశుపక్షాదులపై, పంట పొలాలను నాశనం చేస్తుందనీ, ఇక్కడ ఫార్మా కంపనీ వద్దు అనుకుంటున్నారు. ఇక్కడి రైతులు.ఫార్మా కంపనీ కాకుండా జీవరాశులకు ఇబ్బందులు కలగని మరే కంపనీ ఏర్పాటు చేసిన సరే అంటున్నారు రైతులు... చూడాలి మరి ప్రభుత్వం ఫార్మా కంపనీ నిర్మాణం చేస్తుందా!రైతులు అడ్డుకుంటారా?ప్రభుత్వం నెగ్గుతుందా! అన్నధాతలు నెగ్గుతరా అనేది చూసుకుంటూ పోతే గాని తెలియదు.... ఇదిలా ఉండగా.... టింగురు టింగురు పాటతో గుండెమోని రాములు హకీంపేట్ గ్రామానికి చెందిన గుండెమోని రాములు.అతడొక సాధారణ రైతు.నాటి పండుగల సాయన్న కిన్నెర పాటలు విన్న రాములు నోట టింగురు టింగు టింగురు టింగు అంటూ పాటను పాడుతుండగా రికార్డు చేసి వాట్సప్ గ్రూపులలో వదలడంతో పలు యూట్యూబ్ ఛానెల్ లద్వారా రాష్ట్ర మంతటికీ పాకింది. చాలా మంది తమ వాట్సప్ స్టేటస్‌లలో పెట్టుకుని గుండెమోని రాములు ను అభినందిస్తున్నారు. తనకు రెండు ఎకరముల పొలం ఉందనీ, ఫార్మా కంపనీ నిర్మాణానికి తన భూమిని ఇవ్వననీ, మీరు కూడా ఇవ్వద్దనీ తోటి రైతులకు తన ఆవేదనను పాటరూపంలో తెలియజేస్తూ అన్నధాతలందరినీ తట్టి లేపుతున్నడు. తనకున్న రెండెకరాల పొలంలో పామాయిల్ తోట సాగుచేసుకుంటున్నానని, ప్రాణం పోయినా సరే ప్రభుత్వానికి భూమి మాత్రం ఇచ్చేది లేదంటూ, ఎందాకైనా పోరాడుతానని, పోరాటానికి తనతల్లి వద్దు అంటుంటే కాదమ్మా నాకున్న వ్యవసాయ భూమిని ప్రభుత్వానికి పోకుండా కొట్లాడుతా, తన దగ్గర ఉన్న ద్విచక్రవాహనంపై రోజు ఉదయం వెళ్లి రోడ్డుపై ధర్నా చేసి సాయంకాలానికి ఇంటికి చేరుకుంటాననీ,తనకు హెల్మెట్, లైసెన్స్, అన్నీ ఉన్నాయి దారిలో నన్నెవరూ ఆపలేరు, నువ్వు కూడా అడ్డుకోవద్దనీ పాటరూపంలో తల్లి కి చెప్తున్నడు.అభివృద్ధికి పేదల భూములు ఎందుకు తీసుకుంటున్నారు. భూస్వాముల దగ్గర ఉన్న భూములు తీసుకోవడం చేతకాదా?అని ప్రభుత్వాన్ని పాటలో ప్రశ్నించాడు. మార్పు కోసమై గెలిపిస్తే తమ భూములు పోగొట్టుకునే మార్పు వచ్చిందంటూ ప్రభుత్వంపై వ్యంగ్యాస్త్రాలు సంధించాడు. తనతో పాటు ఐదు గ్రామాల అన్నధాతలు పోరాటంలో పాల్గొనాలని పిలుపునిచ్చాడు. పాటలో....పండుగల సాయన్న పాటను ఉదాహరణగా తీసుకుని తన ఆవేదనను పాటరూపంలో వినిపించాడు సాధారణ రైతు... ఇప్పుడది అన్ని యూటూబ్ ఛానల్‌లలో వైరల్ అవుతుండడంతో సాధారణ రైతుగా ఉన్న గుండెమోని రాములులో దాగి ఉన్న కళను అభినందిస్తున్నారు. చూడాలి గుండెమోని రాములు పాట ఎన్ని గుండెలను కదిలిస్తుందో.. లేకా ఫార్మా కంపనీ ని అడ్డగిస్తుందో..

## నవమ వార్షిక బ్రహ్మోత్సవాలు ముగింపు

**అల్వాల్, ఆగస్టు 20(నినాదం న్యూస్):**

మల్కాజిగిరి ఆనంద్ బాగ్ ఎక్స్ రోడ్‌లోని దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధీనంలోని శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర ఆలయంలో గత ఐదు రోజుల నుండి రంగ రంగ వైభవంగా కన్నుల పండుగగా శ్రీవారి నవమ వార్షిక బ్రహ్మోత్సవాలలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా బ్రహ్మోత్సవాల ముగింపు సందర్భంగా నవ కళాశాలతో ఏర్పాటుచేసిన పంచామృతాలతో వైభవోపేతంగా మహాకుంభ సంప్రోక్షణ ఆలయ ప్రధాన అర్చకులు ముడుంబై వెంకట రమణా చార్యులు గావించారు. ఈ సందర్భంగా ఆలయానికి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి అభిషేక సేవలో పాల్గొన్నారు. గత ఐదు రోజుల నుండి స్వామివారి నవమ వార్షికోత్సవం లో పాల్గొన్న భక్తులకు, నాయకులకు, అధికారులకు, స్వామివారి సేవా కార్యక్రమాలకు సహకరించిన శ్రీవారి సేవ భక్త బృందానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని ఆలయ ఈఓ ఏబి రవీందర్ రెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ క్లర్క్ సంద్ర సుధాకర్, ఆలయ అర్చకులు కొండపాక వేణు గోపాల చార్యులు, శ్రీవారి సేవకులు సంజు కుమార్, శ్రీవారి సేవ భక్తబృందం, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



## మొక్కలు నాటిన న్యాయవాదులు

**కొడంగల్ ఆగస్ట్20( నినాదం న్యూస్)**

కొడంగల్ పట్టణంలోని కోర్టు ఆవరణలో మంగళవారం రోజులు స్థానిక న్యాయవాదులు మొక్కలు నాటారు. నేటి సమాజంలో చాలా వరకు అడవులు అంతరించి పోతున్నాయని,దీంతో పర్యావరణం దెబ్బతింటుందనీ, వాయు కాలుష్యం ఏర్పడుతుందనీ,సరిపడా స్థాయిలో ఆక్సిజన్ దొరకని పరిస్థితి ఏర్పడుతుందనీ, మానవ మనుగడతో పాటు జీవజాతులకు ముప్పు వాటిల్లిందని వారు పేర్కొన్నారు.ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని, వాటిని కాపాడాలని, మొక్కలను కాపాడితే అవి పెరిగి మానులయ్యి అనేక రకాలుగా నిస్వార్థంగా సమాజానికి ఉపయోగపడతాయన్నారు.ఈకార్యక్రమంలో బార్ అసోషియేషన్ అధ్యక్షుడు బి.వెంకటయ్య, కురుణాకర్ రెడ్డి, ఆనంద్, సుధాకర్ రెడ్డి, బస్వరాజు, మురళి మోహన్, రవినాయక్, రమేష్, రాములు, క్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.



## దళితుల సాగుభూమి సమస్యపై తహసిల్దార్‌కు వినతి

**- దళితులు సాగు చేసుకుంటున్న భూమిపై పెత్తందార్ల ఆగడాలు సరైనవి కావు**

**మునగాల,ఆగస్టు20 (నినాదం న్యూస్):**

జానెడు పొట్టకూటి కోసం దళితులు సాగు చేసుకుంటున్నటువంటి భూమిపై పెత్తందారులు ఆగడాలు సాగిస్తూ అధికార పార్టీ నాయకుల వత్తాసుతో దళితులపైనే కేసులు పెడుతూ ఇబ్బందులకు గురి చేయడం సరైంది కాదని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి కోదాడ నియోజకవర్గ ఇన్చార్జి బాణాల అబ్రహం అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని స్థానిక తహసిల్దార్ కార్యాలయం నందు గణపవరం గ్రామ దళితుల భూమి సాగు సమస్యపై స్థానిక తహసీల్దార్ ఆంజనేయులుకు వినతి పత్రాన్ని అందించారు. అనంతరం దళితులతో కలిసి అబ్రహం మాట్లాడుతూ మండల పరిధిలోని గణపవరం గ్రామంలో సర్వే నెంబర్ 28 లో చెరువు శిఖం కింద ఉన్న భూమిలో ఆ గ్రామానికి చెందిన దళితులు, సెంటు భూమిలేని నిరుపేద దళిత కుటుంబాలైన సురేపల్లి గోపి, సూరేపల్లి రమేష్, సురేపల్లి శ్రీను, సూరేపల్లి నాగార్జున కుటుంబాలకు చెందిన వారు తన తాతలు తండ్రుల నుండి తమకు తిండి గింజల కోసం మరియు కుటుంబ పోషణ కోసం వ్యవసాయం సేద్యం చేసుకునేవారని, తీవ్రమైన వర్షాలు ఉన్న కాలంలో చెరువునిండా నీరు ఉన్నప్పుడు తమ భూములు మునిగిపోయి సేద్యం చేయడానికి కూడా వీలుకాని పరిస్థితి ఉండేదని, నీళ్లు తక్కువగా ఉన్నప్పుడు చెరువు మునక లేనప్పుడే ఇట్టి భూమి సేద్యానికి అవకాశం ఉంటుందని అలాంటి భూమిపై ఆధారపడి పండిన పంటతో కాలం వెళ్లదీస్తున్న దళిత కుటుంబాలపై కక్షగట్టి గ్రామానికి చెందిన గోపిరెడ్డి నాగిరెడ్డి అధికార పార్టీ నాయకుల అండ దండలతో దళితుల పైన దౌర్జన్యానికి దిగుతూ ఆ భూమిని ఆక్రమించుకొని మట్టిని పోసి చదును చేస్తూ తన పక్కనే ఉన్న పొలానికి కలుపుకొని సేద్యానికి దిగడం, దీనికి కొంతమంది అధికారులు, రాజకీయ నాయకులు వత్తాసు పలకడం ఎమ్మార్పీఎస్ తీవ్రంగా ఖండిస్తుందని, ఇట్టి భూమి విషయంలో దళితులకు అండగా ఎమ్మార్పీఎస్ ఉంటుందని త్వరలో జిల్లా ఎస్పీ, కలెక్టర్ ని కూడా కలుస్తామని తెలిపారు. ఇప్పటికైనా దళితులకు చెందిన భూమిని భూమిలేని నిరుపేద దళితులకే సాగు కోసం వదిలివేయాలని, లేని ఎడల జిల్లా స్థాయిలో ప్రత్యక్ష ఆందోళన సిద్ధమవుతామని, దళితులకు న్యాయం చేసే వరకు పోరాడుతామని ,దళితుల పైన నమోదు చేసిన కేసును తక్షణమే వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దళిత భూ బాధితులు సూరేపల్లి శ్రీను, మాతంగి బిక్షం, బచ్చలకూరి వెంకటేష్, బట్టల బాబు తదితరులు పాల్గొన్నారు.



## జీతాలు చెల్లించని కంపెనీపై చర్యలు తీసుకోండి

**- జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్**

**చేవెళ్ల ఆగస్టు20( నినాదం న్యూస్):**

చేవెళ్ల నియోజకవర్గం శంకర్పల్లిపట్టణ కేంద్రంలోని కార్మికులకు జీతాలు చెల్లించని ఎస్‌వీఎంఎల్ కంపెనీపై చర్యలు తీసుకోవాలని,సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్ అన్నారు. మంగళవారం శంకర్పల్లి పట్టణ పరిధిలోని ఎస్వీఎంఎల్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ ముందు సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్ మాట్లాడుతూ ఎస్వీఎంఎల్ కంపెనీలో కార్మికులు సీసీ రోడ్డు పనులు చేసారు. పనిచేసిన కార్మికులు పశ్చిమ బెంగాల్ రాష్ట్రానికి చెందిన వారు కావటం వల్ల వారికి డబ్బులు చెల్లించడం లేదు కాబట్టి లేబర్ డిపార్ట్మెంట్ అధికారులు వెంటనే స్పందించి కార్మికు లకు కంపెనీ యాజమాన్యంపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి, బెదిరింపులకు పాల్పడుతున్న కంపెనీ యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని లేని పక్షంలో కంపెనీ ముందు నిరవధిక ధర్నా నిర్వహిస్తామని డబ్బులు చెల్లించేంతవ రకు తమ పోరాటం ఆగదని అన్నారు సిఐటియు నాయకులు శ్రీరాములు రాజు పాల్గొన్నారు.




## కొలను హనుమంతరెడ్డిని కలిసిన వాంబెయ్ కాలనీ నూతన అధ్యక్ష, కార్యదర్శులు

**కుత్బుల్లాపూర్, ఆగస్టు 20 (నినాదం న్యూస్)**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జగద్గిరిగుట్ట 126 డివిజన్ వాంబెయ్ కాలనీ నూతన అధ్యక్షునిగా కమ్మరి మురళి, ప్రధాన కార్యదర్శిగా శ్యామల్ రావు ఎన్నికైనా సంద ర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కొలను హనుమంత రెడ్డి నూతన అధ్యక్ష, కార్యదర్శులను శాలువాతో సత్కరించి శు భాశీస్సులు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాలనీ అభివృద్ధికి ప్రభుత్వం చెపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ఎప్పటికప్పుడు కాలినీ వాసులకు వివరించాలని సూచిం చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గణేష్, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.



# మునగాలలో ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి



**మునగాల,ఆగస్టు 20 (నినాదంన్యూస్):**
మునగాల మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కార్యకర్తలు,నాయకుల మధ్య స్వర్గీయ రాజీవ్ గాంధీ 80వ జయంతి వేడుకలను మంగళవారం మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొప్పుల జైపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం జైపాల్ రెడ్డి మాట్లాడుతూ భారత దేశానికి ప్రధానిగా ఎన్నో సంక్షేమ పథకాలు తీసుకొచ్చి, బడుగు బలహీన వర్గాలకు పెద్ద పీట వేయడం జరిగిందన్నారు. కంప్యూటర్లు, సెల్ ఫోన్లు,టెలికాం,ఐటీ రంగాల్లో భారతదేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన నేత,దేశం కోసం ప్రాణన్ని త్యాగం చేసిన నాయకుడని, పంచాయతీరాజ్ చట్టం ద్వారా గ్రామాలు అభివృద్ధి చెందడానికి బాటలు వేశారన్నారు. ఆయన ఆశయాల కొరకు ప్రతి ఒక్కరు పాటు పడాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ దేవినేని రవి కాంగ్రెస్ మండల నాయకులు కాసర్ల కోటేశ్వరరావు, కొలిశెట్టి బుచ్చి పాపయ్య, కాసర్ల శ్రీనివాస్, కాలే సామేల్, చింతకాయ నాగరాజు, కాసర్ల వెంకట్, శెట్టిగిరి తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా ఉత్సవాలు

**అల్వాల్, ఆగస్టు 20 (నినాదం న్యూస్):**
అల్వాల్ సర్కిల్ పరిధిలో రాజీవ్ గాంధీ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించుకున్నారు. మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ఆదేశానుసారం అల్వాల్ గొర్నాక రాజీవ్ గాంధీ చౌరస్తాలో గల రాజీవ్ గాంధీ ఫోటోకు పూలమాల వేసి ఘనంగా నిర్వహించారు. డివిజన్133, 134, 135 డివిజన్ కాంగ్రెస్ పార్టీ అభిమానుల కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఏ బ్లాక్ కాంగ్రెస్ సర్కిల్ అధ్యక్షుడు నిమ్మ అశోక్ రెడ్డి, కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్. లక్ష్మి కాంత్ రెడ్డి, కో కన్వీనర్ సిఎల్ యాదగిరి, బెబ్బులి సురేందర్ రెడ్డి, శ్రీశైలం యాదవ్, భవిత, నాగేశ్వరరావు, లావణ్య కృష్ణ, శశికళ, తదితర నాయకులు పాల్గొన్నారు.

# సమస్యల వలయంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం

- పి.వై.ఎల్ నాయకులు అటికం శేఖర్, లాజర్

**ఆళ్లపల్లి ఆగస్టు 20 నినాదం న్యూస్**




మండల కేంద్రంలోని ప్రాథమిక వైద్యశాలలో అన్ని రకాల మందులు అందుబాటులో ఉండేలా చూడాలని పివైఎల్ జిల్లా నాయకులు అటికం శేఖర్ మండల కార్యదర్శి ఎనగంటి లాజర్ అన్నారు. ఈ మేరకు మంగళవారం మండల కేంద్రంలోని ప్రాథమిక వైద్యశాల వైద్యాధికారి డాక్టర్ రేవంత్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్షాకాలం కావడంతో గ్రామీణ ప్రాంత ప్రజలు అనేక సీజనల్ వ్యాధులైనటువంటి డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ రోగాల బారిన పడి ఇబ్బందులు పడుతున్నారని, ప్రభుత్వ ఆసుపత్రికి వస్తే సరైన మందులు లేక వేలకు వేలు వెచ్చించి ప్రైవేట్ వైద్యం చేయించుకోలేక ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అమాయక ఆదివాసీల పరిస్థితిని ఆసరాగా తీసుకొని పెద్ద పెద్ద కార్పొరేట్ హాస్పిటల్ డాక్టర్లు వేలకు వేలు దండుకుంటున్నారని కనుక ప్రభుత్వ వైద్యశాలలో మందుల కొరత లేకుండా, 24 గంటలు డాక్టర్లు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. ముఖ్యంగా పాముకాటుకు తేలుకాటుకు మందులను అందుబాటులో ఉంచాలని అలాగే ప్రతి గ్రామంలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి ప్రజలను రోగాల బారిన పడకుండా వైద్యులు చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అరుణోదయ సంస్కృతి సమాఖ్య భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి యనగంటి చిరంజీవి, ఐఎఫ్టీయు జిల్లా నాయకులు రమేష్, ఆళ్ళపల్లి సబ్ డివిజన్ నాయకులు వీరన్న, డివిజన్ నాయకులు బత్తిని సత్యం, మోకల శేఖర్, లక్ష్మణ్, బోజ్జన్న తదితరులు పాల్గొన్నారు.

# ఉదయ్ కుమార్ ఐఏఎస్‌ని కలిసిన గణపురం రైతులు



**కొల్చారం ఆగస్టు 25 (నినాదం న్యూస్ )**
మెదక్ జిల్లా కొల్చారం మండలం చిన్న గణపవరం గ్రామానికి చెందిన వ్యవసాయ పరపతి సంఘం లో 482 ఖాతాలు ఉండగా అందులో కేవలం 144 మంది రైతులను మాత్రమే అర్హులుగా ప్రకటించారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటి వరకు విడుదల చేసిన మూడు దఫాలలో ఏ ఒక్కరికి రుణమాఫీ వర్తింప కాలేదని చిన్న పరపురం గ్రామానికి చెందిన రైతులు వ్యవసాయ, సహకార వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులకు వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సహకార సంఘం చైర్మన్ మంద నాగయ్య,మధు, సోమ నర్సింలు, రాజా గౌడ్,శేఖర్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి పొన్నం సుడిగాలి పర్యటన

**(మొదటిపేజీ తరువాయి..)**



జూనియర్ కాలేజి కి వెళ్లి అక్కడ పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని ఆదేశించారు. జూనియర్ కాలేజి లో ఉన్న విద్యార్థుల సంఖ్య ,అధ్యాపకుల సంఖ్య ఎంత అక్కడ ఉన్న కోర్స్ లు ,భవిష్యత్ లో విద్యార్థులకు ఉపయోగపడే ఒకేషనల్ కోర్సు లు అక్కడ ఏర్పాటు అయ్యేలా చూస్తామని విద్యార్థులు , తల్లిదండ్రులలో వచ్చే వారంలో సమావేశాన్ని ఏర్పాటు చేయాలని ప్రిన్సిపల్ ను ఆదేశించారు. హుస్నాబాద్ లో ప్రభుత్వ స్కూల్ లు ,కాలేజీలు ,హాస్పిటల్ లో ఎక్కడ కూడా పిచ్చి మొక్కలు లేకుండా శానిటేషన్ నీట్ గా ఉండేలా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. హుస్నాబాద్ లో శిల్పారామం తో రవీంద్ర భారతి లాంటి ఆడిటోరియం నిర్మాణానికి స్థల సేకరణ చేయాలని అధికారులను ఆదేశించారు. పశు వైద్యశాల మురికిగా ఉండడంతో దానిని శుభ్రపరచాలని సూచించారు. అన్ని కాలేజీలు , స్కూల్ లు ,లైబ్రరీ ,సెట్విన్ శిక్షణ కేంద్రానికి అందుబాటులో ఉండే ప్రదేశంలో మహిళా క్యాంటీన్ ఏర్పాటు చేయాలని సూచించారు. హుస్నాబాద్ లో ఉన్న మిని స్టేడియం ఉపయోగంలోకి తీసుకురావాలని జిల్లా క్రీడా అధికారులను ఆదేశించారు. మినీ స్టేడియం పక్కన ఉన్న మోడల్ స్కూల్,డిగ్రీ కాలేజి ,ప్రభుత్వ ఉన్నత పాఠశాల ,జూనియర్ కాలేజి విద్యార్థులు అందులో ఆటలు అడుకునేల తక్షణం చర్యలు తీసుకోవాలన్నారు. మినీ స్టేడియంలో పెద్ద స్విమ్మింగ్ పూల్ నిర్మాణం తో పాటు పుట్ బాల్ కోర్టు ఏర్పాటు చేయాలని సెప్టెంబర్ 20 వ తేది లోపు దానిని ప్రారంభించుకునేల చర్యలు తీసుకోవాలన్నారు. అదే గ్రౌండ్ లో. కబడ్డీ ,కోకో ,వాలీబాల్ కోర్టు లు ఏర్పాటు చేయాలని సూచించారు. హుస్నాబాద్ లో ఉన్న మెడల్స్ పొందిన క్రీడాకారులతో ఒక కమిటీ నీ ఏర్పాటు చేసి భవిష్యత్ లో నియోజకవర్గాన్ని క్రీడా హబ్ గా మార్చేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం నిర్మాణంలో ఉన్న స్మశాన వాటిక ను పరిశీలించారు. పనులు ఎక్కడి వరకు వచ్చాయి ఎప్పటి నుండి వినియోగంలోకి తీసుకొస్తున్నారని ఆరా తీశారు. హుస్నాబాద్ కి ఇచ్చిన హామీ మేరకు మెడికల్ కాలేజి తీసుకొస్తామని చౌటుపల్లి లో మెడికల్ కాలేజి కోసం సేకరించిన స్థలాన్ని పరిశీలించారు. మున్సిపాలిటీ నుండి వచ్చే సెప్టిక్ ట్యాంక్ వ్యర్థాల సైక్లింగ్ ప్లాంట్ ను పరిశీలించారు. దాని ద్వారా గ్యాస్ తో పాటు ఎరువులు కూడా లభిస్తాయని దాని పనితీరును అధికారులు మంత్రి పొన్నం ప్రభాకర్ కు వివరించారు. హుస్నాబాద్ ఎల్లమ్మ చెరువు నుండి వాటర్ లికవుతున్న ప్రాంతాన్ని పరిశీలించారు.దానికి మరమత్తులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. దాంతో పాటు పశువుల అంగడి పక్కన ఉన్న స్థలంలో చేప పిల్లల పెంపకానికి ఉన్న అవకాశాలను పరిశీలించాలని సూచించారు. హుస్నాబాద్‌లో నిర్మితమవుతున్న వెజ్ ,నాన్ వెజ్ భవన నిర్మాణాలకు పరిశీలించారు. భవన నిర్మాణల ఆలస్యానికి గల కారణాలపై ఆరా తీశారు. అదే భవనం లో ఫ్లవర్స్ , ఫ్రూట్ మార్కెట్ లు కూడా రానుండడంతో భవన విస్తీర్ణం , దాని అంచనా విలువ తదితర అంశాలపై వివరాలతో రావాలని అధికారులకు ఆదేశాలు. ఇప్పటికే రైతు బజార్ పుర్తైనందున ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు చేయాలని తెలిపారు. నూతనంగా నిర్మించిన హుస్నాబాద్ మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ ను పరిశీలించారు. అందులో ఉన్న షాపులు ఎన్ని కిరాయకు వెళ్ళాయి.ఇంకా ఎన్ని ఖాళీగా ఉన్నాయి తదితర వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం హుస్నాబాద్ చౌరస్తాలో కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి తో కలిసి చాయ్ తాగుతూ ప్రజలతో ముచ్చటించారు.కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు ఎంత వరకు వరిస్తున్నాయి..ఎవరికైనా సమస్య ఉంటే అధికారులను కలవాలని సూచించారు. కార్యక్రమంలో సిద్ధిపేట కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి, మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత వెంకన్న , కౌన్సిలర్లు, ఆర్డీవో శ్రీరామూర్తి,మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్ ,సింగిల్ విండో చైర్మన్ బొలిషెట్టి శివయ్య ,లింగమూర్తి ఇతర ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలలోకి చేరిన వర్షపునీరు

**భీమదేవరపల్లి ఆగస్టు 20(నినాదం న్యూస్):**



హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం విశ్వనాథ కాలనీ గ్రామంలోని ప్రాథమిక పాఠశాల భవనంలోకి వర్షపునీరు చేరడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. సోమవారం సాయంత్రం కురిసిన వర్షానికి పాఠశాల భవనంలోని వరండా, తరగతి గదుల్లోకి డ్రైనేజీ నీటితో పాటు వర్షపు నీరు నిలిచిపోయింది. కాగా మంగళవారం ఉదయం పాఠశాలకు చేరుకున్న విద్యార్థులు ఇబ్బందులు పడ్డారు.దీంతో తరగతులు నిర్వహించడం ఇబ్బందికరంగా మారింది. పాఠశాల హెచ్ఎం జ్యోతి వర్షపు నీటిని తోడించి, విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టారు. పాఠశాల భవనం సైతం శిథిలావస్థకు చేరుకోవడంతో విద్యార్థులు నిత్యం అవస్థలు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికైనా విద్యాధికారులు స్పందించి పాఠశాల అభివృద్ధి కి నిధులు కేటాయించి మరమ్మత్తులు చేపట్టాలని విద్యార్థులు తల్లిదండ్రులు కోరుతున్నారు.

# కొత్తకొండ ఆలయంలో అఘోర పాశుపత హోమం

- హోమంలో పాల్గొన్న మంత్రి పొన్నం ప్రభాకర్



**భీమదేవరపల్లి ఆగస్టు 20(నినాదం న్యూస్)**

ప్రసిద్ధ శైవ క్షేత్రం కొత్తకొండ శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి ఆలయంలో శ్రావణమాసం సందర్భంగా అఘోర పాశుపత రుద్ర హోమం మంగళవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. వీరభద్రుడి నక్షత్ర దీక్షను స్వీకరించిన రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ రుద్ర హోమంలో పాల్గొన్నారు. మొదటగా వేద పండితులు గణపతి పూజతో హోమాన్ని ప్రారంభించి, వర్ధిని శివ కుంభంలో ఆవాహన చేసి, ఆవరణ దేవతార్చన కుంభ సంస్కారం, లక్ష్మీ గణపతి హోమం, మూల మంత్రాలు, ఆవరణ హోమాలు, యజ్ఞాలు పూర్తిచేసి, అఘోర పాశుపత రుద్రహోమం, పంచసూక్త హోమాలు, మహా పూర్ణాహుతి, అగ్ని ఉద్వాసన నిర్వహించారు. అనంతరం వీరభద్ర స్వామికి కుంభాభిషేకం, బిల్వపత్రములచే లక్ష బిల్వార్చన, మహా మంగళహారతి నిర్వహించారు. హోమం పూర్తయిన అనంతరం వేద పండితులు, అర్చకులు మంత్రి పొన్నం ప్రభాకర్ కి తీర్థ ప్రసాద వితరణ, మహదాశీర్వచనం అందించారు. రుద్ర హోమంలో పాల్గొన్న వారికి భోగభాగ్యాలు, సుఖ సంతోషాలు, సమస్త బాధలు తొలుగుతాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో పి. కిషన్ రావు, ఉప ప్రధానార్చకులు రాజయ్య, ముఖ్య అర్చకులు మొగిలిపాలెం రాంబాబు, అర్చకులు శ్రీకాంత్, రమేష్, వినయ్ శర్మ, సందీప్ కుమార్, వీరభద్రయ్య, శరత్చంద్ర, శివకుమార్, శ్రావణ్, నక్షత్ర దీక్ష స్వాములు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత: ఎంపీడీవో

**కారేపల్లి, ఆగస్టు 20 (నినాదం న్యూస్):**

కారేపల్లి మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో మంగళవారం ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం పై స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా రహదారులకు ఇరువైపులా చెత్తాచెదారం తొలగించి డంపింగ్ యార్డ్‌కు తరలించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఇన్చార్జి ఎంపీడీవో రమేష్, కారేపల్లి పంచాయతీ కార్యదర్శి భూక్య తిలక్ కిషోర్ సిబ్బంది పర్యవేక్షణలో ఇంటింటికి తిరిగి పారిశుధ్యం పై అవగాహన కల్పించారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా గ్రామపంచాయతీ చేపట్టిన పారిశుద్ధ్య కార్యక్రమానికి ప్రజలు సహకరించాల్సిందిగా కోరారు. బీసీ కాలనీ పైప్ లైన్ మరమ్మత్తులు, పోలీస్ స్టేషన్ వద్ద మరమ్మత్తులను పూర్తి చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో రమేష్ మాట్లాడుతూ.. పరిసరాల పరిశుభ్రత తోనే ఆరోగ్యం ముడిపడి ఉంటుందని, ఈ విషయంలో ప్రతి ఒక్కరు గ్రామపంచాయతీకి సహకరించాల్సిందిగా కోరారు. అదేవిధంగా పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత పరిశుద్ధతను ప్రతి ఒక్కరు బాధ్యతగా పాటించాలని సూచించారు. గిద్దవారిగూడెంలో పంచాయతీ కార్యదర్శి ప్రేమ్ కుమార్, ఏఎన్ఎం శ్యామల పంచాయతీ సిబ్బందితో కలిసి పరిసరాల పరిశుభ్రత పై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. అంతేకాక ఇండ్లలో నిల్వ ఉన్న నీటిని తొలగించి, వాటి వల్ల వచ్చే రోగాల గురించి క్లుప్తంగా వివరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ తో పాటు వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# శరతులతో రైతులకు ఇబ్బంది పెడుతున్న ప్రభుత్వం

**రుణమాఫీ చెయ్యరు.. రైతుభరోసా ఇవ్వరు**

**శరతులు లేకుండా రుణమాఫీ చేయాలి**

**సిపిఎం డిమాండ్**

**రైతులకు మద్దతు తెలిపిన బిఆర్ఎస్, టిడిపి**

**కారేపల్లి, ఆగస్టు 20 (నినాదం న్యూస్):**

శరతులు లేకుండా రైతులందరికీ రుణమాఫీ చేయాలని సిపిఎం, బిఆర్ఎస్, టిడిపి నాయకులు డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రతి రైతుకు రెండు లక్షల రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చి అధికారంలో కొచ్చిన ఏడు నెలల తర్వాత కేవలం ముప్పై శాతం రైతులకు రుణమాఫీ చేసి మిగిలిన రైతులకు రేషన్ కార్డు, పట్టాపాస్ బుక్, కుటుంబ సభ్యుల సంఖ్య రెండులక్షలుపై అప్పు ఉన్నవారికి రుణం మాఫీ వర్తించదు అంటూ అనేక శరతులతో రైతు రుణమాఫీ నుండి తప్పించుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం చూడడం సరికాదని, బ్యాంకులో అప్పులు ఉన్న ప్రతి రైతుకు రుణమాఫీ చేయాలని సిపిఎం సింగరేణి మండల కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా నాయకులు భూక్య వీరభద్రం నాయక్, కొండబోయిన నాగేశ్వరరావు మాట్లాడారు. రైతు రుణమాఫీకి ప్రభుత్వం ముప్పై వేల కోట్లు కేటాయించినట్టు చెప్పి మూడు దఫాలు కేవలం పద్దెనిమిది వేల కోట్లు మాత్రమే విడుదల చేసి అనేక శరతులతో రైతుల రుణమాఫీ నుండి దూరం చేసిందని, ఎలాంటి శరతులు లేకుండా బ్యాంకులో అప్పు ఉన్న ప్రతి రైతుకు రుణమాఫీ వర్తింపచేయాలని రైతు బందు (రైతు భరోసా) వెంటనే రైతు ఖాతాలో జమ చేయాలని రెండు లక్షల పైబడిన బ్యాంకు బకాయి ఉన్న రైతుల కూడా రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. రుణమాఫీ ఫోను మిగిలిన బకాయిలు చెల్లించాలని రైతులను బ్యాంకర్లు చేసే ఒత్తిడి విరమించుకోవాలని, పెట్టుబడులు లేక ఇటు రైతు భరోసా అందక రైతులు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. మాది రైతు ప్రభుత్వం అని చెప్పుకునే ముఖ్యమంత్రి, రాష్ట్రమంత్రులు చిత్తశుద్ధితో రైతులందరికీ రుణమాఫీ వర్తింప చేస్తూ రైతు భరోసాని వెంటనే విడుదల చేయాలని వారు కోరారు. లేనియెడల రైతుల సమస్యపై సిపిఎం అన్ని పక్షాలను కలుపుకొని ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. వందలాది మంది రైతుల తమ రుణమాఫీ పై అధికారులు స్పష్టమైన హామీ ఇవ్వాలని నినాదాలు చేసి హామీ ఇచ్చేంతవరకు ధర్నా కొనసాగిస్తామని పేర్కొనడంతో ధర్నా ప్రదేశానికి వ్యవసాయ శాఖ అధికారులు వచ్చి అర్హులందరికీ రుణమాఫీ చేస్తామని హామీ ఇవ్వడం తో ధర్నా విరమింప చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు వజ్జ రామారావు, తలారి దేవప్రకాష్, మల్లయ్య, ముండ్ల ఏకాంబరం, పండగ కొండయ్య, అజ్మీర శోభన్, కరపటి సీతారాములు, భూక్య లక్ష్మణ్, మోకాళ్ళ ముత్తయ్య, సురబాక ధనమ్మ, పాయం వరలక్ష్మి, మేకల వీరన్న తదితరులు పాల్గొన్నారు. బిఆర్ఎస్ మైనార్టీ సెల్ జిల్లా కన్వీనర్ షేక్ గౌసుద్దీన్, టిడిపి ఎస్టీ సెల్ నాయకులు భూక్య రాంబాబు మద్దతు తెలిపిన వారిలో ఉన్నారు.

# నాయనమ్మ కు తలకోరివిపెట్టిన మనవరాలు

**మునగాల,ఆగస్టు 20 (నినాదం న్యూస్):**

మునగాల మండలపరిధిలోని వెంకట్రాంపురం గ్రామంలో అరుదైన సంఘటన మంగళవారం చోటుచేసుకుంది. పూర్తి వివరాల్లోకి వెళితే పెన్ పహాడ్ మండలం భక్తాలపురం గ్రామానికి చెందిన రాంపంగు నరసమ్మ (80)కు ఒక కూతురు ఒక కొడుకు..... కొడుకు 20 సంవత్సరాల క్రితం మరణించాడు. వృద్ధాప్యంలో నరసమ్మ తన కూతురు దగ్గర వెంకట్రాంపురంలో ఉంటూ మంగళవారం మరణించినది. సాధారణంగా తల్లికి కుమారుడు తలకొరివి పెట్టే సాంప్రదాయం... ప్రస్తుతం కొడుకు లేడు... కొడుకు 20 సంవత్సరాల క్రితమే చనిపోవడంతో... ఆమె మనవరాలు రాంపంగు హిమబిందు... తన తండ్రి లేని కారణంగా ఆయన స్థానంలో దహన సంస్కార కార్యక్రమాలతో పాటు, తన నాయనమ్మకి తలకొరివి నేనే పెడతానని ముందుకు వచ్చి దహన సంస్కారాలతో పాటు తలకొరివి పెట్టి... తన తండ్రి చేయవలసిన పనిని ఆయన ప్రస్తుతం లేని కారణంగా... ఆయన బిడ్డగా హిమబిందు అన్ని కార్యక్రమాల్ని పూర్తి చేసింది. ప్రస్తుతం ఉన్న సమాజంలో బంధాలు బంధుత్వాలు ఆనవాయితీలు తదితర బాధ్యతల్ని గుర్తు చేస్తూ హిమబిందు చేసిన ఈ కార్యక్రమం గ్రామంలోని పెద్దమనుషులతో పాటు పలువురిని కంటతడి పెట్టించింది. ప్రస్తుతం ఉన్న రోజుల్లో ఆస్తులు, అంతస్తులు, డబ్బుల కోసం సొంత తల్లిదండ్రులని



పట్టించుకోకుండా..... వదిలేస్తున్న కూతుర్లకు, కుమారులకు ఒక చక్కటి సందేశం ఇచ్చినట్టు... అయిందని పలువురు గ్రామస్తులు హిమబిందును అభినందించారు.

# నలుగురి మరణానికి కారణమైన లారీ డ్రైవరుకు రెండు సంవత్సరాల జైలు శిక్ష

**- యాక్సిడెంట్ కేసులో సంచలన తీర్పునిచ్చిన తొర్రూరు జడ్జి మట్ట సరిత**

**- తొర్రూరు సబ్ ఇన్స్పెక్టర్ జి.ఉపేందర్**

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 20 (నినాదం న్యూస్):**

ఆటోను ఢీ కొట్టి నలుగురి మరణానికి కారణమైన లారీ డ్రైవరుకు తొర్రూరు సివిల్ జడ్జ్ మట్ట సరిత రెండు సంవత్సరాల జైలు శిక్ష, పదివేల రూపాయల జరిమానా విధించారని తొర్రూరు సబ్ ఇన్స్పెక్టర్ జి.ఉపేందర్ తెలిపారు. మంగళవారం ఎస్ఐ ఉపేందర్ తెలిపిన వివరాల ప్రకారం.. గోదావరిఖని పట్టణానికి చెందిన కందుల రమేష్ (49సం) తండ్రి కొమరయ్య అను లారీ డ్రైవర్ 2013 సంవత్సరంలో మాటేడు మెయిన్ రోడ్డు పోలేపల్లి క్రాస్ వద్ద అతి వేగంగా లారీని నడిపిస్తూ ఆటోని ఢీకొట్టగా ఆటోలో ప్రయాణిస్తున్న ప్రయాణికులలో నలుగురు అక్కడికక్కడే మరణించగా మరి కొంతమందికి తీవ్ర గాయాల పాలయ్యారు. సదరు లారీ డ్రైవర్ పై బ్రాహ్మణ కొత్తపల్లి చెందిన నలమాస మహేష్ దరఖాస్తు ఇవ్వగా అప్పటి ఎస్ఐ లు సిహెచ్ కరుణాకర్ రావు, వెంకటేశ్వర్లు కేసు నమోదు చేయాగా.. అప్పటి సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎస్.రాజు కేసు దర్యాప్తు చేసి కోర్టులో చార్జ్‌షీట్ ఫైల్ చేశారని తెలిపారు. కోర్టులో కేసు విచారణ సమయంలో సాక్షులను ప్రవేశపెట్టగా పబ్లిక్ ప్రాసిక్యూటర్ డి.గణేష్, ఆనంద్ లు కేసు వాదించగా.. కేసు పూర్వపరాలను పరిశీలించిన తొర్రూర్ జూనియర్ సివిల్ జడ్జి మట్ట సరిత సదరు లారీ డ్రైవర్ కు రెండు సంవత్సరాల జైలు శిక్షతో పాటు 10వేల రూపాయల జారిమానా విధిస్తూ తీర్పునిచ్చారన్నారు. కోర్టులో సాక్షాదారాలను సకాలంలో ప్రవేశపెట్టిన కోర్ట్ కానిస్టేబుల్ జెల్ల సతీష్ ను తొర్రూరు డిఎస్పి సురేష్, సర్కిల్ ఇన్స్పెక్టర్ కే.జగదీష్, ఎస్ఐ ఉపేందర్లు అభినందించారు.





# మున్సిపాలిటీలో వెంచర్లు, లేఅవుట్లు, గ్రీన్ ల్యాండ్ వివరాలు తెలపండి

- సేవాలాల్ సేన తొర్రూరు మండల ఇన్చార్జి జాటోత్ సురేష్ నాయక్
- వెంచర్లు, లేఅవుట్లు, గ్రీన్ ల్యాండ్ వివరాలు తెలపాలని మున్సిపల్ కమిషనర్ శాంతి కుమార్‌కు వినతి




**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 20 (నినాదం న్యూస్):** తొర్రూరు కొత్తగా మున్సిపాలిటీ ఏర్పడిన నాటినుండి నేటి వరకు తొర్రూరు పట్టణ కేంద్రంలో వెలసిన వెంచర్లు, లేఅవుట్లు మునిసిపాలిటీకి అందజేసిన గ్రీన్ ల్యాండ్ వివరాలను తెలియజేయాలని సేవాలాల్ సేన తొర్రూరు మండల ఇన్చార్జి జాటోత్ సురేష్ నాయక్ అన్నారు. మంగళవారం జాటోత్ సురేష్ నాయక్ తొర్రూరు మున్సిపాలిటీలోని వెంచర్లు లేఅవుట్లు మున్సిపాలిటీకి అందజేసిన గ్రీన్ ల్యాండ్ వివరాలు రాతపూర్వకంగా అందజేయాలని మున్సిపల్ కమిషనర్ శాంతి కుమార్ కు వినతి పత్రం అందజేశారు. అనంతరం సురేష్ నాయక్ విలేకరులతో మాట్లాడుతూ.. 2018 నుండి నేటి వరకు తొర్రూరు పట్టణ పరిధిలో వ్యవసాయ ఆధారిత భూములుగా ఉన్న వాటిని వెంచర్లు చేసి సొమ్ము చేసుకుంటున్నారు తప్ప మునిసిపాలిటీకి గ్రీన్ ల్యాండ్ ఇచ్చిన దాఖలాలు లేవని.. ఈ విషయంపై ఇప్పటికి వరకు ముగ్గురు కమిషనర్లు మారారని ఆ ముగ్గురికి పలుమార్లు విన్నవించిన ఎలాంటి సమాచారం అందించక పోగా వెంచర్లపై చర్యలు తీసుకున్న దాఖలాలు కూడా లేవని అన్నారు. ఇప్పటికైనా నూతనంగా వచ్చిన కమిషనర్ ఇలాంటి అక్రమ వెంచర్లపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరారు. వెంచర్లు, లేఅవుట్ల విషయంలో మునిసిపాలిటీకి గ్రీన్ ల్యాండ్ వచ్చే విధంగా కృషిచేసి ప్రభుత్వానికి ఆదాయం చేకూర్చాలని అన్నారు. కోరిన వివరాలను రాతపూర్వకంగా నాకు అందజేయాలని మున్సిపల్ కమిషనర్ను కోరారు.

## రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా సాయి భోజన్



**బెల్లంపల్లి ఆగస్టు 20(నినాదం న్యూస్):** భారతరత్న, మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో మంగళ వారం సనాతన ధర్మ బాయిజమ్మ సాయిభక్తి ప్రచార ధార్మిక సేవా ట్రస్టు ఆధ్వర్యంలో దాతలు కోలగోపాల్, కాడపాక మహేందర్ ల ఆధ్వర్యంలో గర్భి ణులకు, బాలింతలకు, డయాలసిస్ రోగులకు, అన్నార్తులకు సాయిభోజన్ ద్వారా అన్నదానం చేసినట్లు ట్రస్టు వ్యవస్థాపకులు డాక్టర్ కాంపల్లి శంకర్, రాజేశ్వరిలు తెలిపారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని గర్భిణీలు, బాలిం తలు, రోగులు, అన్నార్తులు, ఆసుపత్రి సిబ్బంది సాయి భోజన్ అన్నదాన కార్యక్రమాన్ని వినియోగించుకున్నారు. దాతలు, ట్రస్టు ఆధ్వర్యంలో అన్న దానం చేయడం పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తు వారికి కృతజ్ఞతలు తెలిపారు. ట్రస్టు ద్వారా ఆకలితో ఉన్నవారిని అతిథి సత్కారంతో ఆదరిద్దాం అన్న దానంతో తృప్తి పరుద్దామని ట్రస్టు వ్యవస్థాపకులు పిలుపునిచ్చారు. సేవే లక్ష్యం, సేవే మార్గం అనే నినాదంతో ట్రస్టు కొనసాగుతుందని, మానవ సేవే మాధవ సేవ అని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు మేనేజర్ బొద్దున సతీష్, సభ్యులు త్రవిద్య, శ్రవిద్య, త్రయాక్షర్, జేరిపోతుల చంద్రకళ, డి మధుకర్, ఇగురపు భాస్కర్, పోతురాజుల తిరుపతి, ఎస్ డి షాహీన్, ఎస్ కె పర్వీన్,బొజ్జపల్లి మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# నినాదం ఎఫెక్ట్...

## వృథా నీటిని అరికట్టిన మున్సిపల్ సిబ్బంది..





**మంథని ఆగస్టు 20 (నినాదం న్యూస్)** మంథని ప్రధాన చౌరస్తాలో తాగునీటి పైపు లైన్ లీక్ కావడంతో గత కొద్దిరోజులుగా రోడ్ మొత్తం నీరు ప్రవహిస్తుంది. దీంతో ఉదయం.. సాయంత్రం నల్లా నీరు వచ్చే సమయంలో ఈ రహదారిపై ప్రయాణించే వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయంపై సోమవారం నినాదం దినపత్రికలో కాదిది వర్షపు నీరు... మున్సిపల్ నిర్లక్ష్యం తీరు పేరిట కథనం ప్రచురితం అయ్యింది. దీంతో స్పందించిన మున్సిపల్ చైర్ పర్సన్ పెంద్రు రమాదేవి, కమిషనర్ గుట్టల మల్లికార్జున స్వామిలు నీరు లీక్ అవుతున్న ప్రాంతాన్ని పరిశీలించారు. తమ సిబ్బందితో నీరు వృథా కాకుండా మరమత్తులు చేపించారు. నిత్యం నీరు వృథాగా పోతున్న విషయమై పాలకులు, అధికారుల దృష్టికి తీసుకు వచ్చిన నినాదం పత్రికకు అభినందనలు తెలిపారు.

# విగ్రహాల లొల్లితో ప్రజలకు ఒరిగేదేముంది?

## కరీంనగర్‌లో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్



**కరీంనగర్, ఆగస్టు 20(నినాదం న్యూస్):** 'రుణమాఫీ అంతా భోగస్. 70 శాతం రుణమాఫీ జరగనేలేదు. రాష్ట్ర ప్రభుత్వానికి దమ్ముంటే రుణమాఫీపై శ్వేత పత్రం విడుదల చేయాలి"అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈరోజు కరీంనగర్ కలెక్టరేట్ వద్ద మీడియాతో బండి సంజయ్ మాట్లాడారు. ఏమన్నారంటే రుణమాఫీ అంతా భోగస్. 70 శాతం మంది రైతులకు రుణమాఫీ జరగనేలేదు. దీనికి ప్రభుత్వం నుండి సమాధానం లేదు. వాళ్లకు నిజంగా చిత్తశుద్ధి ఉంటే శ్వేత పత్రం విడుదల చేయాలి. ఎంత మంది రైతులు రుణం తీసుకున్నారు ఎంత డబ్బు అప్పు తీసుకున్నరు? ప్రభుత్వం ఎంత మాఫీ చేసిందో గణంకాలతోసహా శ్వేత పత్రం విడుదల చేయండి. అంతే తప్ప అబద్దాలతో రైతులను మోసం చేయొద్దని కోరుతున్నా. మీరు నిజంగా రుణమాఫీ చేస్తే రైతులు రొడ్డెక్కి ఎందుకు ఆందోళన చేస్తున్నరు. రైతులకు భరోసా రాలేదు. నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇవ్వలే. మహిళలకు తులం బంగారం, నెలకు రూ.2500 లు ఇవ్వలేదు. ఇవన్నీ అడుగుతుంటే కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు చర్చను దారి మళ్లించేందుకు రాజీవ్ విగ్రహంపై సవాళ్లు, ప్రతివాళ్లు విసరుకుంటున్నరు. ఇప్పుడు చర్చ జరగాల్సింది విగ్రహాల గురించి కాదు 6 గ్యారంటీలపైనే చర్చ జరగాలి. వీటిపై దారి మళ్లిస్తే కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు పుట్టగతులుండవు అన్నారు.

# ఘనంగా మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు



**బెల్లంపల్లి ఆగస్టు 20 (నినాదం న్యూస్) :** బెల్లంపల్లి నియోజకవర్గంలోని కాసిపేట మండల కేంద్రంలో బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులతో కలిసి మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 80వ జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతు ఆయన ఊపిరి ఉన్నంతవరకు దేశం కోసం ప్రాణాలు అర్పించిన అవిశ్రాంత ధీరుడు ఆయన అని,నిరుపేదలకు అండగా నిలిచిన ఆపద్బాంధవుడని, గాంధీ వారసత్వాన్ని పుణికిపుచ్చుకుని దేశాన్ని ప్రగతి బాటలో ముందుకు నడిపించిన మహా నాయకుడని అన్నారు.సాంకేతిక విప్లవం ద్వారా భారతదేశాన్ని ప్రపంచ దేశాలతో పోటీపడే విధంగా పునాదులు వేసిన మేధావి అని అన్నారు.అనంతరం కాసిపేట మండలం ధర్మరావుపేట గ్రామానికి చెందిన జగదీశ్వర్ అనే వ్యక్తి ఇటీవలే ఆరోగ్యంతో బాధపడుతు మరణించగా అతని కుమారుడికి ప్రభుత్వ నుండి మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కాసిపేట్ మండల అధ్యక్షుడు రత్నం ప్రదీప్,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కారుకూరి రామచందర్ తదితరులు పాల్గొన్నారు.

**బెల్లంపల్లిలో...**

బెల్లంపల్లి పట్టణంలోని స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఆవరణలో స్వర్గీయ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 80జయంతి వేడుకలు కాంగ్రెస్ పార్టీ నాయకులు మంగళవారం ఘనంగా నిర్వహించారు.బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఆదేశాల మేరకు రాజీవ్ గాంధీ జయంతి వేడుకల్లో భాగంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ జక్కుల శ్వేత,పట్టణ అధ్యక్షులు ముచ్చర్ల మల్లయ్య,టిపిసిసి రాష్ట్ర ప్రచార కమిటీ కార్యదర్శి నాతరి స్వామి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎండి నయీం,ఓబీసీ సెల్ రాష్ట్ర వైస్ చైర్మన్ బండి ప్రభాకర్ యాదవ్, సీనియర్ నాయకులు చిలుమల శంకర్, మల్లారపు చిన్నరాజం,బండి రాము,జమ్మికుంట విజయ్,బండి లక్ష్మణ్,కన్నయ్య సింగ్,చింతపండు శ్రీనివాస్, వాజిద్, కన్నయ్య, మాజీ కో ఆప్షన్ సభ్యులు నిజాముద్దీన్, ఇక్రముద్దీన్, ఎండి ఖాజాపాషా, ఎండి గౌస్, ఖదీర్, షకీల్, ఆసిఫ్, యూనిస్, హుజూర్, అమానుల్లా ఖాన్, ఇలియాస్, సమీతాజ్ తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి కేసులో ఒకరి అరెస్టు

**బెల్లంపల్లి ఆగస్టు 20 (నినాదం న్యూస్):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి కేసులో నేరస్థుడైన రామకృష్ణాపూర్ కు చెందిన పొన్నాల వెంకటేష్ అనే యువకుడు ఇచ్చిన విశ్వసనీయ సమాచారం మేరకు చంద్రపూర్ లో గంజాయి విక్రయిస్తున్న చయా దిలీప్ యాదవ్ అనే వ్యక్తిని సోమవారం రాత్రి అరెస్టు చేసినట్లు టూ టౌన్ ఎస్ఐ మహేందర్ తెలిపారు.ఈ మేరకు నిందితుడిని బెల్లంపల్లి రూరల్ సిఐ అఫ్జలొద్దీన్ ఎదుట హాజరు పరిచినట్లు ఎస్ఐ తెలిపారు.పట్టణంలో ఎవరైనా గంజాయి అమ్మినా,కొనుగోలు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని సిఐ హెచ్చరించారు.అలాంటి వారి వివరాలు తెలిసినట్లైతే ప్రజలు స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని సమాచారం తెలిపిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని సిఐ తెలిపారు.

# 22నుండి డిగ్రీ ఇంటర్నల్ పరీక్షలు



**బెల్లంపల్లి ఆగస్టు 20 (నినాదం న్యూస్):** బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2024-25 విద్యా సంవత్సరంలో ప్రథమ సంవత్సరం చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులు ఈనెల 22 నుండి నిర్వహించబోయే మొదటి ఇంటర్నల్ పరీక్షలకు తప్పకుండా హాజరు కావాలని ప్రిన్సిపల్ డాక్టర్ కాంపల్లి శంకర్ కోరారు. బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈనెల 22నుండి27వరకు సబ్జెక్టుల వారీగా ప్రతిరోజు రెండు ఇంటర్నల్ పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. విద్యార్థులు ఉత్తమ ఉత్తీర్ణతలు సాధించడానికి పరీక్షలకు హాజరు కావాలని ప్రిన్సిపల్ సూచించారు.

## బాల బాలికలకు చట్టాలపై అవగాహన సదస్సు!



**కొమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 20(నినాదం న్యూస్)** జిల్లా ఎస్పీ శ్రీ డివి శ్రీనివాస్ రావుఆదేశాల మేరకు, ప్రభాకర్ రావు అడిషనల్ ఎస్పీ పర్యవేక్షణ లో స్థానిక సెయింట్ మేరీస్ హై స్కూల్ లో బాల బాలికలకు భరోసా మరియు షీ టీం ఆధ్వర్యంలోమంగళవారం రోజున చట్టాలపై అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బాల బాలికలకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్ , ఫోక్సో చట్టం గురించి మరియు పోక్సో చట్టం లో అమలులో ఉన్న అ శిక్షల గురించి, బాల్య వివాహ నిరోధక చట్టం గురించి వివరించడం జరిగింది. అత్యాచార బాధితులు భరోసా సెంటర్ ను ఎలా ఆశ్రయించవచ్చు వారికి భరోసా సెంటర్లో లభించే సదుపాయాలు, సేవల గురించి వివరించడం జరిగింది. బాలబాలికలకు సెల్ఫ్ కాన్ఫిడెన్స్ తో ఎలా ముందుకు వెళ్లాలో వివరించడం జరిగింది. ప్రస్తుత సమాజంలో ఉన్న పరిస్థితులను గురించి అవగాహన కల్పించడం జరిగింది. మొబైల్ ఫోన్స్ ద్వారా ఉండే లాభాలు నష్టాలు గురించి ఈ కార్యక్రమంలో వివరించడం జరిగింది. ఆపదలో ఉన్న వారు 100 కి కాల్ చేయాలని చెప్పడం జరిగింది . భరోసా టోల్ ఫ్రీ నెంబర్ 8712670561, షీ టీం నెంబర్ 87126 70565చైల్డ్ లైన్ నెంబర్ 1098, వివరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో భరోసా మరియు షీ టీమ్ ఎస్సైలు , భరోసా, షీ టీం సిబ్బంది, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రైతు రుణమాఫీపై ప్రత్యేక అధికారుల నియామకం!

### జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాస్ రావు

**కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధిఆగస్టు 20(నినాదం న్యూస్):** రైతు సంక్షేమం దిశగా ప్రభుత్వం చేపట్టిన రైతు రుణమాఫీ అమలుపై ప్రత్యేక అధికారులను నియమించడం జరిగిందని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రావూరి శ్రీనివాస్ రావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని 15 మండలాలకు ప్రత్యేక నోడల్ అధికారులను నియమించడం జరిగిందని తెలిపారు. ఆసిఫాబాద్, వాంకిడి, తిర్యాణి, జైనూర్, కెరమెరి, కాగజ్ నగర్, సిర్పూర్ (టి), దహెగాం మండలాలలోని మండల పరిషత్ అభివృద్ధి అధికారుల కార్యాలయాలు, రెబ్బెన, సిర్పూర్ (యు), లింగాపూర్, కౌటాల, చింతల మానేపల్లి, పెంచికల్ పేట, బెజ్జూర్ మండల కేంద్రాలలోని రైతు వేదికలలో రైతులు తమ రుణమాఫీకి సంబంధిత వినతులు అందించవచ్చుని, ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ప్రత్యేక అధికారులు అందుబాటులో ఉంటారని, దరఖాస్తులను పరిశీలించి త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

## డీఎస్సీ 98 క్వాలిఫైడ్ టీచర్లకు ఉద్యోగాలు ఇప్పించాలని వినతి

**జమ్మికుంట, ఆగస్టు 20 (నినాదం న్యూస్):** అధికారుల ఆలక్ష్యం వల్ల ఉద్యోగాలు రాక నష్టపోయిన డీఎస్సీ 98 క్వాలిఫైడ్ టీచర్లకు ఉద్యోగాలు ఇప్పించేలా ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని కోరుతూ మంగళవారం హుజురాబాద్ పట్టణంలోని మధువన్ గార్డెన్ లో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావుకు డీఎస్సీ 98 క్వాలిఫైడ్ టీచర్ల సంఘం నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... 1998లో అధికారుల తప్పిదం వల్ల ఉండి కూడా తమకు ఉద్యోగాలు రాలేదని, తమకు న్యాయం చేయాలని అప్పటినుండి అధికారుల చుట్టూ మంత్రుల చుట్టూ కోర్టుల చుట్టూ తిరుగుతున్నామని అన్నారు. 98 క్వాలిఫైడ్ టీచర్లకు ఉద్యోగాలు ఇవ్వాలని కోర్టులు తీర్పులు ఇచ్చినప్పటికీ నేటి వరకు తమకు న్యాయం జరగలేదని అన్నారు. ప్రజల తరఫున పోరాడే మీరు 30 ఏళ్లుగా ఉద్యోగం కోసం ఎదురుచూస్తున్న ఎంతోమంది నిరుద్యోగుల సమస్యపై ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్లి తమకు న్యాయం జరిగే విధంగా చూడాలని కోరారు. కాగా ఈ విషయంపై ఇప్పటికే శాసనసభలో ప్రభుత్వాన్ని ప్రశ్నించడం జరిగిందని మరోసారి ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్లి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డీఎస్సీ 98 క్వాలిఫైడ్ టీచర్ల సంఘం రాష్ట్ర నాయకులు పిట్టల సంజీవ్, శ్రీనివాస్, కొత్త రాజిరెడ్డి, చంద్రమౌళి, మంచి కట్ల సమ్మయ్య, మారుతీ ప్రసాద్, ఎంబాడీ శంకర్, పాడి విజయపాల్ రెడ్డి, దోమల కుమారస్వామి, కిరణ్ కుమార్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలను సమర్ధవంతంగా అమలు చేయాలి!

### రాష్ట్ర రెవెన్యూ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

**కొమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 20(నినాదం న్యూస్):** ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలను అధికారులు సమన్వయంతో సమర్ధవంతంగా నిర్వహించాలని రాష్ట్ర రెవెన్యూ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం ఖమ్మం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హైదరాబాద్ నుండి పాల్గొన్న రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ఇతర ఉన్నతాధికారులతో కలిసి భారీ వర్షాల సమయంలో ప్రజా సంక్షేమానికి తీసుకోవలసిన జాగ్రత్తలు, ధరణి పెండింగ్ దరఖాస్తుల పరిశీలన, నూతన ఆర్. ఓ. ఆర్. చట్టం ముసాయిదాపై అభిప్రాయ సేకరణ అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్లు, అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ భారీ వర్షాల సమయంలో వరద ప్రభావిత ప్రాంతాలలో చేపట్టవలసిన ప్రజా రక్షణ చర్యలపై అధికారులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, వర్షాకాలం అయినందున సీజనల్ వ్యాధుల వ్యాప్తిని నియంత్రించేందుకు పాటించవలసిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ప్రమాద సమయాలలో తక్షణ చర్యలు చేపట్టేందుకు రెస్క్యూ బృందాలతో సిద్ధంగా ఉండాలని సూచించారు. వివిధ రకాల భూ సమస్యల పరిష్కారం కొరకు ధరణి పోర్టల్ లో అందిన దరఖాస్తులను నిర్ణీత గడువులోగా పరిష్కరించేందుకు కృషి చేయాలని తెలిపారు. నూతన ఆర్. ఓ. ఆర్. చట్టం ముసాయిదాపై పారదర్శకమైన అభిప్రాయ సేకరణ జరిగే విధంగా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) దాసరి వేణు, ఆసిఫాబాద్, కాగజ్ నగర్ రాజస్వ మండల అధికారులు లోకేశ్వర్ రావు, కాసబోయిన సురేష్ లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వచ్చే నాలుగు రోజులలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున జన జీవనానికి ఎలాంటి ఇబ్బంది లేకుండా ముందస్తు రక్షణ చర్యలు తీసుకుంటున్నామని, చెరువులు, కాలువలు దెబ్బతినకుండా జాగ్రత్త చర్యలు చేపడతామని, రహదారులు, వంతెనలు, కాజ్ వేలు, వాగుల వద్ద ప్రత్యేక బందోబస్తు ఏర్పాట్లు చేస్తామని తెలిపారు. విద్యుత్ స్తంభాలు, వ్యవసాయ, ఉద్యానవన పంటలు దెబ్బతినకుండా చర్యలు చేపడతామని, శిథిలావస్థలో ఉన్న ప్రభుత్వ భవనాలు, నివాస గృహాలపై ప్రత్యేక దృష్టి సారిస్తామని, వ్యాధుల వ్యాప్తిని నియంత్రిం చడంలో భాగంగా పారిశుధ్య కార్యక్రమాలు పకడ్బందీగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. నూతన ఆర్. ఓ.




ఆర్. రెవెన్యూ చట్టంపై రైతులు, మేధావులు, నిపుణులతో వర్క్ షాప్ నిర్వహించి అభిప్రాయ సేకరణకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనుమతి లేని లే అవుట్ లలో భూములు కొనుగోలు చేసిన వారు భూముల క్రమబద్ధీకరణ కోసం చేసుకున్న దరఖాస్తులను కమిటీలను ఏర్పాటు చేసి ప్రభుత్వ నిబంధనల ప్రకారం క్షేత్రస్థాయిలో పరిశీలన కొరకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ధరణి పోర్టల్ లో నమోదైన దరఖాస్తులను సంబంధిత అధికారుల సమన్వయంతో క్షేత్రస్థాయిలో పరిశీలించి నిబంధనలకు లోబడి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్ర మంలో జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి లక్ష్మీనారాయణ, ఆసిఫాబాద్ మున్సిపల్ కమిషనర్ భుజంగరావు, రోడ్లు భవనాలు, పంచాయితీ రాజ్ శాఖల ఇంజనీరింగ్ అధికారులు, విద్యుత్ శాఖ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆపద వస్తే అండగా ఉంటా..

### - బాధిత కుటుంబాలకు భరోసా సీఎంఆర్ఎఫ్ చెక్కులు
### - హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి



**జమ్మికుంట, ఆగస్టు 20 (నినాదం న్యూస్):** హుజురాబాద్ నియోజకవర్గంలోని ప్రజలకు ఎలాంటి ఆపద ఎదురైన వారికి అండగా ఉండేందుకు సిద్ధంగా ఉన్నానని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. మంగళవారం వివిధ కారణాలు వల్ల అనారోగ్యంతో చికిత్స పొందిన బాదిత కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడారు. సీఎంఆర్ఎఫ్ చెక్కుల ద్వారా కొంత భరోసాగా ఉంటుందని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. సీఎంఆర్ఎఫ్ చెక్కులు కాకుండా అనారోగ్యంతో బాధపడుతున్న వారందరికి ప్రభుత్వం చొరవ తీసుకొని ప్రైవేట్ ప్రభుత్వ ఆసుపత్రులతో సంబంధం లేకుండా ఎక్కడైనా సరే పూర్తిస్థాయిలో ఉచిత వైద్యాన్ని అందిస్తే బాగుంటుందన్నారు. అలాగే హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సిబ్బంది కొరత ఉందని వెంటనే పూర్తిస్థాయి సిబ్బందిని ఆసుపత్రిలో కేటాయించాలని అన్నారు. నియోజకవర్గంలోని ప్రజలంతా ఎల్లప్పుడు ఆరోగ్యంతో ఉండాలని కోరుకుంటున్నాను అన్నారు. ఎమ్మెల్యే దంపతులు శాలిని కౌశిక్ రెడ్డిలు లు స్వయంగా గడపగడపకు తిరుగుతూ 59 చెక్కులు 14,1000 పంపిణీ చేసి, వారి ఆరోగ్య పరిస్థితిలో అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ గందె రాధిక శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు కొలిపాక శ్రీనివాస్, కౌన్సిలర్లు ప్రతాప తిరుమల్ రెడ్డి, ముత్యంరాజు, తాళ్లపల్లి శ్రీనివాస్, కేసిరెడ్డి నరసింహారెడ్డి లావణ్య, మొలుగు పూర్ణచందర్, రమాదేవి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జమ్మికుంటలో ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు



**జమ్మికుంట, ఆగస్టు 20 (నినాదం న్యూస్)** జమ్మికుంట పట్టణంలోని గాంధీ చౌరస్తాలో మంగళవారం భారత మాజీ ప్రధాని దివంగత నేత రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. జమ్మికుంట పట్టణ అధ్యక్షుడు సుంకరి రమేష్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పూదరి రేణుక శివకుమార్ గౌడ్ పాల్గొని రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశానికి దిశా నిర్దేశం చేసిన మార్గదర్శకులు నవభారత నిర్మాత అనేక రంగాల్లో అభివృద్ధి చేసిన ధృవతార ఐటీ రంగానికి పునాదులు వేసిన మార్గదర్శి నిరుపేదలకు అండగా నిలిచిన ఆపద్బాంధవుడు రాజీవ్ గాంధీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పూదరి రేణుక శివకుమార్ గౌడ్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎర్ర సతీష్ రెడ్డి ఎస్సీ సెల్ మండల ప్రెసిడెంట్ రమేష్ ఐ ఎన్ టి సి మాజీ నాయకులు లింగంపల్లి లింగారావు సీనియర్ కాంగ్రెస్ నాయకులు ముద్ద మల్ల రవి ఎండి సలీం పాతకాల అనిల్ పంజాల అజయ్ గౌడ్ రమేష్ సుధాకర్ కమలాకర్ తిరుపతి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ దోమల దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమం



**మంచిర్యాల టౌన్ ఆగస్టు 20 (నినాదం న్యూస్ )**ప్రపంచ దోమల దినోత్సవం సందర్భంగా సభ్యపెల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో డాక్టర్. ఎస్ అనిత ప్రోగ్రాం ఆఫీసర్ కీటక జనిత వ్యాధులు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరిగినది దోమల నివారణ చర్యలు పాటిద్దాం ఆరోగ్యంగా జీవిద్దాం అనే నినాదంతో పిల్లల్లో అవగాహన కలిగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బుక్క వెంకటేశ్వర్ జిల్లా మాస్ మీడియా అధికారి దోమల గురించి కరపత్రాలను విడుదల చేయడం జరిగినది.